# తొలి వెలుగు

శుక్రవారం,
28 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్

డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## ఏం జరుగుతోంది?



హైదరాబాద్, తొలివెలుగు:

ప్రగతి భవన్, రాజ్ భవన్ మధ్య గ్యాప్ పెరిగిపోయిందని.. పాలనా విషయాలలో గవర్నర్ జోక్యం చేసుకుంటున్నారని..అది కేసీఆర్ కు మింగుడు పడటం లేదని ప్రచారం జరుగుతోంది.సరిగ్గా ఇలాంటి సమయంలో ఎంపీఅరవింద్ దాడి ఘటనపై గవర్నర్ ఆరా తీయడం ఆసక్తికరంగా మారింది. పసుపు రైతుల పేరుతో టీఆర్ఎస్ గూండాలు ఈ దాడికి పాల్పడ్డాయని అరవింద్ ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలోఅరవింద్‌కు గవర్నర్ తమిళిసై ఫోన్‌చేశారు.దాడిజరిగిన తీరును అడిగి తెలుసు కున్నారు. దాడి వివరాలు, నిజామాబాద్ పోలీస్ కమిషనర్, పోలీసుల తీరును గవర్నర్ కు వివరించారు అరవింద్.సీపీ పర్యవేక్షణ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కాలి బూడిదైన రథచక్రాలు..!



చిత్తూరు, తొలివెలుగు: ఏపీలో ఆలయాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి.తాజాగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకం ఆలయంలో దుండగులు రెచ్చిపోయారు.కాణిపాకం వరసిద్ధి వినాయకుడి ఆలయంలో పాత రథ చక్రాలకు నిప్పు పెట్టారు.ఇవి గోశాల పక్కనే ఉన్నాయి.మంటల్లో రథ చక్రాలు కాలిపోయాయి.విషయం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు.మంటలను అదుపు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కస్టడీకి టోనీ

### పరారీలో బడాబాబులు..!

హైదరాబాద్,తొలివెలుగు: డ్రగ్స్ డీలర్ టోనీని పోలీస్ కస్టడీకి అనుమతించింది నాంపల్లి కోర్టు.చంచల్‌గూడ జైల్లో ఖైదీగా ఉన్న టోనీని ఇవాళ కస్టడీకి తీసుకోనున్నారు పోలీసులు.ఐదురోజులపాటు విచారణకొనసాగనుంది.డ్రగ్స్ కేసులో టోనీతో పాటు ఏడుగురు వ్యాపారులను,ఇద్దరు డ్రైవర్ల నుంచి కీలక సమాచారాన్ని సేకరించారు పోలీసులు. మరిన్ని వివరాల కోసం కోర్టును

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఆ తర్వాత.. నైట్ కర్ఫ్యూ?

హైదరాబాద్, తొలివెలుగు: దేశంలోని పలురాష్ట్రాల్లోకరోనా కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయి.ఒమిక్రాన్..డెల్టాకంటే శరవేగంగావ్యాప్తిచెందుతుండడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. భారీగా కేసులు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# స్కెచ్





**అంతా మీరే చేశారు!**

సాధారణంగా ముఖ్యమంత్రి,మంత్రులు సచివాలయానికి రావడం.. ప్రజల దరఖాస్తులు తీసుకోవడం ఆనవాయితీ. జర్నలిస్టులు.. మంత్రులను,అధికారులను కలవడం.. వారిచ్చే సమాచారం ఆధారంగా వార్తా కథనాలు రాయడం ఎప్పటి నుంచో నడుస్తున్న తంతు. కానీ.. కేసీఆర్ కు ఇది నచ్చలేదని అంటున్నారు విశ్లేషకులు. అందుకే సచివాలయం ఫంక్షనల్ సిస్టంను దెబ్బ తీశారని చెబుతున్నారు. కొత్త సచివాలయం నిర్మాణం పేరుతో ఉన్నదాన్ని ఖాళీ చేయించి అంతా బీఆర్కే భవన్ కు షిఫ్ట్ చేశారు. దాంతో మంత్రులు చెట్టుకొకరు పుట్టకొకరుగా..ఎవరి ఛాంబర్ ఎక్కడో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది.అక్కడకు సాధారణ ప్రజలకు, జర్నలిస్టులకు నో ఎంట్రీ. సీఎం ప్రగతి భవన్ కు పరిమితం అయ్యారు. ప్రజలను సీఎం, మంత్రులు కలవడం గగనం అయిపోయింది.

**సీఎం కాక ముందు నుంచే ప్లాన్!**
**పక్కా వ్యూహంతోనే వ్యవస్థల ధ్వంసం!**
**ప్రజలకు దూరంగా సీఎం, మంత్రులు!**
**ధరణితో రెవెన్యూ శాఖలో అల్లకల్లోలం**
**సారు ప్లాన్స్ పై రాజకీయ ఉద్దండుల విశ్లేషణ!**

హైదరాబాద్, తొలివెలుగు:

సీఎంగద్దెపై కేసీఆర్ కూర్చున్నాక.. తెలంగాణ ఏ పరిస్థితుల్లో ఉందో చూస్తున్నాం.నీళ్లు,నిధులు, నియామకాలు ఎటు పోయాయో తెలియని పరిస్థితి. మిగులు రాష్ట్రం కాస్తా..అప్పులకుప్పగా మారింది. తాను అనుకున్నది సాధించడం కోసం వ్యవస్థలను నాశనం చేస్తూ కేసీఆర్ రాష్ట్రాన్ని ఇలా తయారు చేశారని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. రాజకీయ పరిశీలకులు కూడాచెబుతోందిఅదే.రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే కేసీఆర్ పథకం ప్రకారం వ్యవస్థలను ధ్వంసం చేయడం మొదలు పెట్టారని అంటున్నారు.సోనియాగాంధీ నాయకత్వంలో కేంద్రంలోని యూపీఏ సర్కార్ తెలంగాణ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్న రోజులవి. అప్పుడే తాను సీఎం ఎలా కావాలో అని కేసీఆర్ఆలోచించడంతో పాటు.. అయ్యాక ఏ ఏ వ్యవస్థలను ఏ

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఈ దాడులందుకే!



నందిపేట,తొలివెలుగు:

ఎంపీపై కత్తులు, కర్రలతో దాడులు చేసి హత్యాయత్నం చేస్తే ఇప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్. నిజామాబాద్ జిల్లానందిపేటలో మీడియాతో మాట్లాడారు బండి. అరవింద్ పై టీఆర్ఎస్ నాయకులు చేసిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తనను గెలిపించిన ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండాలని,ఎంపీ నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు వెళ్లిన అరవింద్‌పై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు.పాతబస్తీ గడ్డ మీద గర్జించి కొట్లాడిన పార్టీ బీజేపీ అనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.సీఎం కేసీఆర్ నిరాశలోకి వెళ్లిపోయారని..అందుకే అసహనంతో దాడులు జరుగుతున్నాయని విమర్శించారు బండి.1400మంది బలిదానాలతో తెలంగాణ వచ్చింది ఎందుకు? దాడులు చేయడానికా?అని ప్రశ్నించారు. రుణ మాఫీ చేయలేదు,దళిత బంధు అమలు చేయలేదు,ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు,నిరుద్యోగ భృతి ఇవ్వలేదు..మరి హామీలు నెరవేర్చని మీపై దాడులుచేయాలిగాఅంటూ కౌంటర్ ఇచ్చారు.తప్పుచేస్తే ప్రశ్నించడమే పాపమా?సాక్షాత్తు రాష్ట్రసీఎం దాడులుచేయాలంటూఉసిగొల్పుతుంటే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## 31 నుండి ఓపెన్..?

హైదరాబాద్, తొలివెలుగు:

తెలంగాణలో స్కూళ్లు, కాలేజీలు పున:ప్రారంభించాలా..? వద్దా..? అన్నవిషయంపై సందిగ్ధత కొనసాగుతోంది.కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జనవరి 30 వరకు సెలవులు పొడిగించింది. మరో మూడు రోజుల్లో ఆ గడువు ముగుస్తుండటంతో దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.రాష్ట్రంలో కరోనా కేసుల నమోదు నిలకడగా ఉండడం..విద్యా సంస్థల ప్రారంభంపై వివిధ వర్గాల నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా తుది నిర్ణయం తీసుకోవాలని సర్కారు భావిస్తున్నట్టు తెలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ఈ నెల 8వ తేదీ నుంచే ప్రకటించింది.16వ తేదీ వరకు ఆ సెలవులు ముగిశాయి.ఆ తర్వాత కరోనా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని 30వ తేదీ వరకు సెలవులను పొడిగించారు అధికారులు. ప్రస్తుతం 8, 9, 10వ తరగతుల విద్యార్థులతో పాటు.. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే..ఈనెల 30 తర్వాత సెలవును పొడిగిస్తారా..? లేక విద్యాసంస్థలను తెరుస్తారా..? అన్న అంశంపై విద్యార్థులు.. వారి తల్లిదండ్రుల్లో ఆసక్తి నెలకొంది.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## నీళ్లు..నీకెన్ని..నాకెన్ని!

ఢిల్లీ, తొలివెలుగు: కృష్ణా, గోదావరి బోర్డుల ఛైర్మన్లతో కేంద్ర జలశక్తి శాఖ సమీక్ష నిర్వహించింది. కార్యదర్శి పంకజ్ కుమార్ వారితో వర్చువల్‌గా భేటీ అయ్యారు.ఈ సమావేశంలో కేఆర్ఎంబీ ఛైర్మన్ ఎంపీ సింగ్, జీఆర్ఎంబీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ పాల్గొన్నారు. గెజిట్ నోటిఫికేషన్ అమలు పురోగతిపై సమావేశంలో చర్చించారు. రెండు బోర్డుల పరిధిని ఖరారు చేస్తూ కేంద్ర జలశక్తి శాఖ గత జులై 15న జారీ చేసిన నోటిఫికేషన్ అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది.అయితే ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా చూస్తే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు బోర్డులకు స్వాధీనం చేయాలి.ఆ దిశగా బోర్డుల సమావేశం ఉపసంఘం భేటీలు జరిగినప్పటికీ ఇరు రాష్ట్రాలు ఒక్క

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## తెరపైకి కొత్త కోణాలు!

హైదరాబాద్, తొలివెలుగు:

కార్వీ కేసులో ఈడీస్పీడ్ పెంచింది. విచారణను వేగవంతం చేసింది.ఎండీ పార్థసారథిని ప్రశ్నిస్తున్నారు అధికారులు. కోవిడ్‌ప్రోటోకాల్ ప్రకారం పీపీఈ కిట్లు వేసి విచారణ కొనసాగిస్తున్నారు.దాదాపు రూ.3,520 కోట్ల వ్యవహారానికిసంబంధించి ఈడీ ఆరా తీస్తోంది. పార్థసారథితో పాటు జనరల్ మేనేజర్ కృష్ణను కూడా ప్రశ్నిస్తున్నారు అధికారులు.నాలుగు రోజులపాటు ఈ విచారణ కొనసాగనుంది.ఇప్పటివరకు జరిగిన విచారణలో కొత్త కోణాలు వెలుగులోకి వచ్చినట్లు




పూర్తి కథనం.. https://tolivelugu.com/

## విండీస్‌తో.. వీరుల జాబితా!




ఢిల్లీ, తొలివెలుగు:

స్వదేశంలో వెస్టిండీస్‌తో జరగబోయే వన్డే, టీ20 సిరీస్‌లకు బీసీసీఐ భారతజట్టును ప్రకటించింది.రెండు ఫార్మాట్లకు కెప్టెన్‌గా రోహిత్ శర్మ, వైస్‌కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నట్లు వెల్లడించింది. అయితే.. కేఎల్ రాహుల్ రెండో వన్డే నుంచి అందుబాటులోఉండనున్నట్లుతెలిపింది.ఆల్‌రౌండర్‌జడేజా ప్రస్తుతం మోకాలి గాయం కారణంగా విండీస్ తో జరిగే వన్డే,టీ20 సిరీస్‌లలో అతనికి రెస్ట్ ఇస్తున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. జస్ప్రిత్ బుమ్రా, మహమ్మద్ షమీలకు విశ్రాంతినిచ్చినట్లు వెల్లడించింది.విండీస్‌తో జరిగే హోఈ రెండు ఫార్మాట్‌లకు గానూ.. మొత్తం18మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రవి బిష్ణోయ్ కి తొలిసారి బీసీసీఐ పిలుపునందించింది. విండీస్ తో సిరీస్‌కు ఆల్ రౌండర్ రిషి ధావన్ ను ఎంపిక చేయనున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ.. అతనికి టీమ్‌లో చోటు దక్కలేదు.మరో ఆల్ రౌండర్‌కు హార్దిక్ పాండ్యాను కూడా

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కళ్యాణవైభోగం.. 'మెగా'రహస్యం

### కార్యదర్శిగారింట కాస్టలీ పెళ్లి.. ఏంటా మెగాలొల్లి



హైదరాబాద్, తొలివెలుగు:

వందలాది మంది అతిథులు.. హైదరాబాద్‌లోని బడా హోటళ్లలో పార్టీలు.. విలాస వంతమైన తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో విందు..అబ్బో..తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్ కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.అయితే..ఓ ఇంగ్లీష్ వెబ్ సైట్ దీనిపై ఓ పరిశోధన చేయగా ఓ విషయం బయటపడింది.బిల్లులు ఓ రహస్య కంపెనీచెల్లించింది.సదరు కంపెనీ అడ్రస్ ఆధారంగా హైదరాబాద్‌లోని పాతబస్తీలోని బహదూర్ పురా ప్రాంతంలోని ఓ ఇంటికి వెళ్లింది వెబ్ సైట్ టీమ్.అక్కడ అమాయకంగా ఉన్నఓ వృద్ధురాలు కనిపించింది.స్టార్ హోటల్ లో వివాహానికి బిల్లులు కట్టిన కంపెనీ అడ్రస్ లో ఈమె ఉండేంటని ఆరా తీస్తే..ఆ చిరునామాతో రిజిస్టర్ అయిన కంపెనీ గురించి


Revanth Reddy
@revanth_anumula

Who sponsored the five-star wedding of Telangana's Special Chief Secretary (Irrigation) Rajat Kumar's daughter?

Was it done as Quid pro quo?

thenewsminute.com/article/exclus... 1/2

thenewsminute.com
Exclusive: Top Telangana bureaucrat's daughter's wedding gala sponsored by mystery company?
Hundreds of guests, multiple parties in Hyderabad's top ...

5:22 PM · Jan 27, 2022



**"మేఘా"ల్లో తేలిపోయిన అతిథులు**
**తెలంగాణలో పీక్ స్థాయికి లాబీయింగ్!**
**కనివినీ ఎరగని ఖర్చుతో,స్పెషల్ సెక్రెటరీ కూతురి పెళ్లి**
**ఫేక్ ఐడీలతో స్టార్ హోటల్స్‌లో బుకింగ్స్**
**ఆధారాలతో సహా బయటపడ్డ వ్యవహారం**
**ఎవరు స్పాన్సర్ చేశారన్నరేవంత్**

పూర్తి కథనం.. https://tolivelugu.com/

